# వరి క్యాలెండర్

| | |
|---|---|
| జూన్ మొదటి వారం | * జనుము / జీలుగు - విత్తనాలు వేయవలెను<br>* భూమిని తడపవలెను |
| జూన్ రెండో వారం | * భూమిని తడిపిన తరువాత ఎకరానికి 4 కేజీల జీవన ఎరువులను (అజోస్పైర్లమ్, ఫాస్ఫోబాక్టీరియా, రైజోబియం) 100 కేజీల ఘనజీవామృతంతో కలిపి చల్లవలెను |
| జూన్ మూడో వారం | * మొత్తం పొలములో ఉన్న పచ్చిరొట్టను కలియదున్నవలెను. ప్రధాన పంట వేయక ముందు పచ్చిరొట్ట కుళ్ళుటకు 15 రోజులు సమయము ఇవ్వవలెను.<br>* ఎకరానికి 50 కేజీల వేపపొడి మరియు 40 కేజీల వేరుశెనగ లేదా నువ్వుల లేదా వేప గానుగ చెక్క నత్రజని పెరుగుటకు వెయ్యవలెను.<br>* ఎకరానికి 4 కేజీల ట్రైకోడెర్మా విరిడి తెగుళ్ళు ఆశించకుండా ఉండటానికి వెయ్యవలెను. |
| జూన్ నాల్గో వారం | * విత్తనాలను బీజామృతంతో శుభ్రపరచుకొని తయారు చేసుకొని యంత్రం ద్వారా లేదా కూలీల ద్వారా నాటాలి. |
| జూలై మొదటి వారం (విత్తనం నాటిన 30 రోజుల తరువాత) | * ఎకరానికి 100 లీటర్ల నీటిలో 5 లీటర్ల ద్రవ జీవామృతం పిచికారి చేయాలి |
| జూలై నాల్గో వారం (విత్తనం నాటిన 44 రోజుల తరువాత) | * 200 మి.లీ. చేపబెల్లం అమినో ఆమ్లం పిచికారి చేయాలి. |
| ఆగష్టు రెండో వారం (విత్తనం నాటిన 54 రోజుల తరువాత) | * ఎకరానికి 150 లీటర్ల నీటిలో 10 లీటర్ల ద్రవ జీవామృతం పిచికారి చేయాలి |
| ఆగష్టు నాల్గో వారం (విత్తనం నాటిన 64 రోజుల తరువాత) | * 100 మి.లీ. కోడిగ్రుడ్డు-నిమ్మరసం అమినో ఆమ్లం పిచికారి చేయాలి |

| | |
|---|---|
| సెప్టెంబర్ రెండో వారం (విత్తనం నాటిన 74 రోజుల తరువాత) | * ఎకరానికి 200 లీటర్ల నీమాస్త్రం పిచికారి చేయాలి. |
| సెప్టెబర్ నాల్గో వారం (విత్తనం నాటిన 84 రోజుల తరువాత) | * 100 మి.లీ. చేపబెల్లం అమినో ఆమ్లం పిచికారి చేయాలి. చేయాలి. |
| అక్టోబర్ రెండో వారం (విత్తనం నాటిన 94 రోజుల తరువాత) | * ఎకరానికి 200 లీటర్ల నీటిలో 5 లీటర్ల ద్రవ జీవామృతం పిచికారి చేయాలి. |
| అక్టోబర్ మూడో వారం (విత్తనం నాటిన 104 రోజుల తరువాత) | * 100 మి.లీ. కోడిగ్రుడ్డు-నిమ్మరసం అమినో ఆమ్లం పిచికారి చేయాలి |
| నవంబర్ మొదటి వారం (విత్తనం నాటిన 114 రోజుల తరువాత) | * ఎకరానికి 200 లీటర్ల నీటిలో 5 లీటర్ల పుల్లటి మూడు రోజులు బాగా పులిసి. మజ్జిగ లేదా సొంఠి పాల కషాయం (మజ్జిగ బదులుగా 2 లీటర్ల కొబ్బరి నీటిని ఉపయోగించవచ్చు)<br><br>* కలుపు తీసిన ప్రతీసారి ఎకరానికి 100 కిలోల ఘన జీవామృతం చల్లాలి |

***గమనిక :***

***చేపబెల్లం మరియు కోడిగ్రుడ్డు నిమ్మరసం అమినో ఆమ్లాలు పిచికారి చేయుటకు 10 రోజుల ముందుగా తయారు చేసుకొని ఉంచుకోవలెను.***

పొలాన్ని క్రిమి కీటకాల నుండి రక్షించుకోవడానికి ఈ క్రింది వాటిని ఏర్పాటు చేసుకోవాలి.

| | |
|---|---|
| ఎకరానికి | **- 10 నుంచి 15 పక్షి స్థావరాలు ఏర్పాటు చేయాలి.**<br>**(వరి పొట్ట దశకు రాగానే పక్షి స్థావరాలు తొలగించాలి.)**<br>**- 15 నుంచి 20 పసుపు రంగు జిగురు పేట్లు లేదా డబ్బాలు పెట్టవలెను**<br>**(వరి నాటిన 20 రోజుల తరువాత)**<br>**- 2 ఫెర్మోన్ ట్రాప్స్ పెట్టాలి.** |
| ఎర పంటలు | **- బంతి, పసుపు, ఆముదలము చెట్లు గట్టు మీద పెంచాలి.** |

**బీజామృతం, జీవామృతం, చేపబెల్లం మరియు కోడిగ్రుడ్డు నిమ్మరసం అమినో ఆమ్లాలు తయారు చేయు విధానం నోఫా వారి "కరదీపిక" లో చూడండి**

ఈ క్రింది తెలపబడిన కషాయాలు మొక్కలపై పిచికారీ చేయుడానికి ముందుగా తయారు చేసుకొని ఉంచుకొనవలెను

*బీజామృతం తయారు చేసుకోవడానికి 2 రోజులు పడుతుంది.*

*జీవామృతం తయారు చేసుకోవడానికి 2 రోజులు పడుతుంది.*

*నీమాస్త్రం తయారు చేసుకోవడానికి 3 రోజులు పడుతుంది.*

*చేప-బెల్లం ద్రావణం తయారు చేసుకోవడానికి 3 రోజులు పడుతుంది.*

*కోడిగ్రుడ్లు, నిమ్మరసం ద్రావణం తయారు చేసుకోవడానికి 3 రోజులు పడుతుంది.*